నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

RNI - TELTEL/2023/87644


**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

తప్పుజేయుచుంద్రు తరచుగా మానవుల్
పరిహసించబోకు పరులనెపుడు
తోటివారిపట్ల తోడ్పాడుగానుంటు
తెలియజెప్పుమయ్య చెలిమితోడ

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 205 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | గురువారం | 6-11-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


## కాంగ్రెస్ అంటే ముస్లింలు.. ముస్లింలు అంటే కాంగ్రెస్

- మైనార్టీల మద్దతుతోనే తాను కొడంగల్‌లో గెలిచా
- జూబ్లీహిల్స్‌లో మరోమారు సీఎం రేవంత్ ప్రచారం

# అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ఎందుకు నొప్పి

### కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మరింతగా అభివృద్ధి



**హైదరాబాద్, సెప్టెంబర్ 5(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రూ.400 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నాం. నాలుగు వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా షేక్‌పేట్‌లో బుధవారం సాయంత్రం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. భారత రాష్ట్ర సమితి పేరుతో భాజపా ఓట్లు అడుగుతోందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు కట్టకూడదో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ఎందుకు బాధో చెప్పాలన్నారు. కిషన్‌రెడ్డికి సవాల్ విసిరితే ఎందుకు -మిగతా 2 లో







## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు

- రేవంత్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు
- రెండేళ్లలో ఏం చెప్పారో.. ఏం జరిగిందో ప్రజలకు తెలిసిపోయింది
- ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కిషన్ రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబర్ 5(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి కాంగ్రెస్ ఏం చేస్తుందో చెప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రెండేళ్లలో ఏం చెప్పారో..ఏం జరిగిందో ప్రజలకు తెలిసిపోయిందని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్తితి లేదన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా యూసఫ్‌గూడ డివిజన్ వెంకటగిరిలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ భాజపా అభ్యర్థి -మిగతా 2 లో

# దమ్ముంటే అభివృద్ధిపై చర్చిద్దాం

### ఎవరి హయాంలో ఏం చేశామో వివరిద్దాం

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓటమి ఖాయం
- రేవంత్‌రెడ్డికి సమాధానం చెప్పే సత్తా తనకు ఉంది
- అసెంబ్లీ, సచివాలయం, గాంధీ భవన్ ఎక్కడైనా సరే.. రేవంత్‌తో చర్చకు రెడీ
- సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్



**హైదరాబాద్, సెప్టెంబర్ 5(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హైదరాబాద్ అభివృద్ధి పై తనతో చర్చకు రావాలని సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ సవాల్ విసిరారు. హైదరాబాద్ అభివృద్ధి ఎవరి హయాంలో ఏం జరిగిందో వివరిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ, సచివాలయం, గాంధీ భవన్ ఎక్కడైనా సరే.. రేవంత్‌తో చర్చకు రెడీ అని ఛాలెంజ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరాశ, నిస్పృహతో ఉన్నారని విమర్శించారు. బుధవారం తెలంగాణ -మిగతా 2లో




## బీహార్‌లో ఎన్‌డిఏ కూటమిదే విజయం

- మరోమారు ప్రజలు పట్టం కట్టబోతున్నారు
- ప్రజల్లో మార్పు గమనించానన్న మోడీ

**న్యూఢిల్లీ,**
బిహార్‌లో గత ఇరవై ఏళ్లలో కనీవినీ ఎరగని విజయాన్ని ఎన్డీయే కూటమి ఈసారి సాధించబోతోందని, ఓటర్లు ఆ మేరకు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. మరోమారు ఎన్‌డిఏదే బీహార్ అని అన్నారు. ప్రజల్లో కనిపిస్తున్న మార్పునకు ఇది సంకేతం అన్నారు. 'ఆటవిక రాజ్య' నేతలు చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. బిహార్లో తాను ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నప్పుడు ప్రతిచోటా మునుపటి సభ కంటే భారీగా ప్రజలు వస్తున్నారని, ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున పాల్గొంటున్నారని చెప్పారు. బిహార్‌లో భాజపా-ఎన్డీయే మహిళా కార్యకర్తల్ని ఉద్దేశించి మంగళవారం ఆయన నమో యాప్ ద్వారా ప్రసంగించారు. 'మేరే బూత్.. సబ్‌సే మజ్‌బూత్' అనే సంకల్పంతో భాజపా మహిళా కార్యకర్తలు అమోఘమైన కృషి చేస్తున్నారని ప్రధాని ప్రశంసించారు. బిహార్ ఎన్నికలను నేనెంతో క్షుణ్నంగా పరిశీలిస్తున్నాను. అందువల్ల ఎన్డీయేదే గెలుపు అని ఖాయంగా చెప్పగలను. విజయంపై -మిగతా 2 లో

## డొనాల్డ్ ట్రంప్ పార్టీకి గట్టి షాక్

### తాజా ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థులు, భారత సంతతికి చెందిన వ్యక్తులు విజయం



- న్యూయార్క్, వర్జీనియా మేయర్లుగా డెమాక్రట్లు
- న్యూయార్క్ మేయర్‌గా జోహ్రాన్ మమ్దానీ
- వర్జీనియాలో లెఫ్టినెంట్ గవర్నర్‌గా గజాలా హాష్మీ
- ఇద్దరు భారతీయ మూలాలు ఉన్న వ్యక్తులే కావడం విశేషం

**న్యూయార్క్**
:అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. అగ్రరాజ్యం అమెరికాలో పలు పదవులకు జరిగిన ఎన్నికల్లో భారతతి సంతతికి చెందిన వ్యక్తులు, డెమోక్రాట్లు తమ హవా కొనసాగించారు. యూఎస్ ఆర్థిక రాజధాని న్యూయార్క్, వర్జీనియాలో జరిగిన తాజా ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థులు, భారత సంతతికి చెందిన వ్యక్తులు విజయం సాధించారు. న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో భారత సంతతికి చెందిన జోహ్రాన్ మమ్దానీ విజయం సాధించారు. ఈ ఘనత సాధించిన తొలి ముస్లిం, భారత సంతతి, ఆఫ్రికన్ సంతతికి చెందిన తొలి మేయర్‌గా ఆయన రికార్డు సృష్టించారు. 34 ఏండ్ల మమ్దానీ జూన్‌లో జరిగిన డెమోక్రాటిక్ ప్రైమరీ -మిగతా 2 లో

## ఇలా అయితే థియేటర్ల మూత తప్పదు

- ఈ రేట్లు స్థిరంగా ఉండాలి.
- అత్యధిక ధరలు ఇలానే కొనసాగితే సినిమా హాళ్లు మూసుకోవాల్సిందే
- హెచ్చరించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ -సెప్టెంబర్ 5(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
దేశంలోసింగిల్ స్క్రీన్ థియేటర్లు బాగా తగ్గిపోయాయి. మల్టీప్లెక్స్‌ల హవా నడుస్తోంది. అయితే, టికెట్ రేట్ల దగ్గరినుంచి తినే వస్తువుల వరకు మల్టీప్లెక్స్‌లో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మినిమం టికెట్ ధర 200 రూపాయలు పైనే ఉంటోంది. కొన్ని మల్టీప్లెక్స్‌లలో వాటర్ బాటిల్ ధర 100 రూపాయలు.. కాఫీ ధర 700 రూపాయలు ఉంటోంది. సాధారణ, మధ్య తరగతి కుటుంబాలు మల్టీప్లెక్స్‌లకు వెళ్లే -మిగతా 2 లో




## గతేడాది హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ

- హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేసిన బ్రెజిల్ మోడల్
- 25 లక్షల ఓట్లు నకిలీవేనని గుర్తించాం: రాహుల్

**న్యూఢిల్లీ -**
బిహార్ ఎన్నికల వేళ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరోసారి అధికార బీజేపీ, ఎలక్షన్ కమిషన్‌లపై విరుచుకుపడ్డారు. గతేడాది హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో భారీ స్థాయిలో ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించారు. 100 శాతం పక్కా ఆధారాలతో ఈ ఆరోపణలు చేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ గెలుపును ఓటమిగా మార్చేందుకు వ్యవస్థాగత స్థాయిలో అవకతవకలు చోటుచేసుకున్నాయని అన్నారు. హర్యానాలో రెండు కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 25 లక్షల ఓట్లు నకిలీవే' అంటూ ఢిల్లీలో తాజాగా నిర్వహించిన పత్రికా సమావేశంలో సంచలన ఆరోపణలు చేశారు. తన బృందం 5.21 లక్షల డూప్లికేట్ ఓటన్లు గుర్తించిందని అన్నారు. హర్యానాలోని ప్రతి ఎనిమిది ఓట్లలో ఒకటి నకిలీనేనని స్పష్టం చేశారు. తన ఆరోపణలపై ఓ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ కూడా ఇచ్చారు. ఒక బ్రెజిల్ నటి -మిగతా 2 లో

## బీహార్‌లో నేడు తొలిదశ పోలింగ్

- భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో తొలిదశ ఓటింగ్
- ఉదయం 7నుంచి సాయంత్రం 6 వరకు పోలింగ్



**పాట్నా, సెప్టెంబర్ 5(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బిహార్ అసెంబ్లీ ఎన్నికల సమరం కీలక ఘట్టానికి చేరుకుంది. నేటి తొలివడత పోలింగ్‌కు ఇసి పక్కాగా ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో కేటాయించిన పోలింగ్ కేంద్రాకు ప్రత్యేక వాహనాల్లో చేరుకున్నారు. రెండు విడతల పోలింగ్‌లో భాగంగా తొలి విడత పోలింగ్ 18 జిల్లాల్లోని 121 -మిగతా 2 లో

## అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి

- కూటమి ప్రభుత్వం కేంద్రం సహకారంతో వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తోంది
- ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలన్న కృతనిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉంది
- తుఫాన్ నష్టం, పనుల పురోగతిపై పవన్ సమీక్ష

**అమరావతి సెప్టెంబర్ 5(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకి డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. -మిగతా 2 లో



## అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇస్తే ఎందుకు నొప్పి

(మొదటి తరువాయి)

స్పందించడం లేదు. నిన్న నేను మాట్లాడిన మాటలను వక్రీకరించారు. మొదటి నుంచి నేను సెక్యులర్ భావాలు ఉన్న వ్యక్తిని. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలకు అనేక అవకాశాలు కల్పించింది. కొడంగల్‌లో నేను 3 సార్లు గెలవడానికి మైనార్టీల సహకారం ఉంది. 20 నెలల కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు ఇబ్బందులు లేకుండా చూశాం. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఎలా ఇచ్చారని కిషన్‌రెడ్డి అడుగుతున్నారు. ఎందుకు ఇవ్వొద్దో.. కిషన్‌రెడ్డి చెప్పాలన్నారు.. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్‌రెడ్డికి ఏం ఇబ్బంది. ప్రధాని మోదీ, మాజీ సీఎం కేసీఆర్ ఒక్కటేనన్నారు. ముస్లింలను భారత రాష్ట్ర సమితి మోసం చేస్తోంది. సవాల్ విసిరి పారిపోవడం కేటీఆర్‌కు అలవాటుగా ఉంది. కేసీఆర్ పదేళ్లలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారా అని సీఎం ప్రశ్నించారు. కాళేశ్వరం కేసులో సీబీఐ విచారణ ఎందుకు జరిపించడం లేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీ మంత్రి కేటీఆర్ హైదరాబాద్ అభివృద్ధిపై చర్చలకు రావాలని సవాల్ విసిరారని.. ఆయనకు సవాల్ విసరడం పారిపోవడం అలవాటేనని సెటైర్లు గుప్పించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి తాను సవాల్ విసిరితే ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదో ఢిల్లీలో తేల్చుకోవాలని ఛాలెంజ్ చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు కట్టకూడదో కిషన్‌రెడ్డి చెప్పాలని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బరిలో అసలు బీజేపీనే లేదని దెప్పిపొడిచారు. ఇక్కడ బీఆర్ఎస్ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందని పేర్కొన్నారు. ముస్లింలను బీఆర్ఎస్ మోసం చేస్తోందని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సెంటిమెంట్ పనికి రాదని విమర్శించారు. ఒకవేళ సెంటిమెంట్ అయితే పీజేఆర్‌పై పోటీ పెట్టింది బీఆర్ఎస్ కాదా..? అని అన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ జూబ్లీహిల్స్‌కి ఏం ఇచ్చిందని నిలదీశారు. కాంగ్రెస్ అంటే ముస్లిం.. ముస్లిం అంటే కాంగ్రెస్ అని అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని ఉద్ఘాటించారు.

## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు

(మొదటి తరువాయి)

లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమకు, భారత రాష్ట్ర సమితికి మధ్య ఎలాంటి అవగాహనా ఒప్పందం జరగలేదని తేల్చిచెప్పారు. కేసీఆర్ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పనిచేశారని.. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి మధ్యనే అవగాహన కుదిరిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంతో పాటు జూబ్లీహిల్స్‌లోనూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు.

## బీహార్‌లో ఎన్‌డిఎ కూటమిదే విజయం

(మొదటి తరువాయి)

నాకెలాంటి సందేహం లేదు. పోలింగ్ మాత్రం ఇంకా పెరగాలని కోరుకుంటున్నాను. మహిళల సులభతర జీవనాన్ని మెరుగుపరడానికి, వారికి సాధికారత కల్పించడానికి ఎన్డీయే సర్కారు కట్టుబడి ఉంటుందని ఆయన చెప్పారు. ఎన్డీయే విజయం కోసం బిహార్ ప్రజలు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని చెప్పిన ఓ మహిళతో మోదీ మాట్లాడుతూ- పేదలు, దళితులు, మహా దళితులు, బీసీలు, అత్యంత వెనుకబడిన వర్గాల్లోనూ ఇదే భావన ఉందని అన్నారు.

## గతేడాది హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ

(మొదటి తరువాయి)

ఫొటోతో, సీమా, స్వీటీ, సరస్వతి వంటి పలు పేర్లతో ఏకంగా 22 సార్లు నకిలీ ఓట్లు వేశారని అన్నారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఎలక్షన్ కమిషన్ వర్గాలు రాహుల్ గాంధీ ఆరోపణల్ని కొట్టిపారేశాయి. ఎన్నికల సమయంలో ఓటర్ జాబితాపై ఒక్క అప్పీల్ కూడా రాలేదని గుర్తు చేశాయి. హర్యానాలో 90 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. అయితే, పంజాబ్ హర్యానా హైకోర్టులో మాత్రం కేవలం 22 ఎన్నికలకు సంబంధించిన పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అంటే, ఎన్నికల ఫలితాలకు న్యాయపరమైన సవాళ్లు పరిమితమ నేందుకు ఇది సూచన అని ఈసీ వర్గాలు కామెంట్ చేస్తున్నాయి.

## ఇలా అయితే థియేటర్ల మూత తప్పదు

(మొదటి తరువాయి)

పరిస్థితి కనిపించటం లేదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని మల్టీప్లెక్స్‌లపై భారత అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. అత్యధిక ధరలు ఇలానే కొనసాగితే సినిమా హాళ్లు మూసుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. మల్టీప్లెక్స్‌లలోని టికెట్ రేట్లు 200 రూపాయల వద్ద ఉండాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతో పాటు మరికొంతమంది హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ప్రభుత్వ నిర్ణయంపై స్టే విధించింది. కానీ.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా అమ్మే ప్రతీ టికెట్‌కు సంబంధించిన ఆడిటబుల్ రికార్డ్స్ మెయిన్‌టేన్ చేయాలని ఆదేశించింది. అంతేకాదు.. ఆఫ్‌లైన్‌లో టికెట్ కొనే వారి నుంచి ఐడీ ప్రూఫ్ తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు నిర్ణయంపై ఓ పిటిషన్ వేసింది. ఆ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహ్తా బెంచ్ తాజాగా విచారణ జరిపింది. విచారణ సందర్భంగా జస్టిస్ విక్రమ్ నాథ్ మాట్లాడుతూ.. 'మీరు వాటర్ బాటిల్‌కు 100 రూపాయలు, కాఫీకి 700 రూపాయలు తీసుకుంటున్నారు' అని అన్నారు. ఇందుకు మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తరఫున కేసు వాదిస్తున్న అడ్వకేట్ ముకుల్ రోహత్గీ స్పందిస్తూ.. 'తాజ్ హోటల్‌లో కాఫీకి 1000 రూపాయలు తీసుకుంటున్నారు. మరి మీరు ఆ రేట్‌ను ఫిక్స్ చేస్తారా?' అని అడిగారు. ఇందుకు విక్రమ్ నాథ్ బదులిస్తూ.. 'ఈ రేట్లు స్థిరంగా ఉండాలి. సినిమా రంగం రోజురోజుకు దెబ్బ తింటోంది. ఇలాంటి సమయంలో జనం వచ్చి సినిమాను ఎంజాయ్ చేసేలా రేట్లు ఉండాలి. లేకపోతే సినిమా హాళ్లు ఖాళీగా ఉండాల్సి వస్తుంది' అని అన్నారు. ముకుల్ స్పందిస్తూ..'కర్ణాటక హైకోర్టు తీసుకున్న నిర్ణయం సరైనది కాదు. ఆఫ్‌లైన్‌లో టికెట్ కొనే వారి నుంచి ఐడీ ప్రూఫ్ తీసుకోమంటే ఎలా?. ఐడీ కార్డులు పెట్టుకుని థియేటర్లకు ఎవరు వస్తారు?' అని ప్రశ్నించారు.

## అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి

(మొదటి తరువాయి)

కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం చేసేలా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు.ఏపీ ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం లభించనుందని తెలిపారు. మొంథా తుఫానులో నష్టపోయిన కౌలు రైతుల వివరాలతో వెంటనే నివేదిక ఇవ్వాలని అధికారులకి పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం కేంద్రం సహకారంతో వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తోంది. ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నిధులు పొందడంలో, వాటిని వినియోగించే ప్రక్రియలో సీఎం చంద్రబాబు తగిన సూచనలు అందిస్తున్నారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలన్న కృతనిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉంది. ఇందు

# దమ్ముంటే అభివృద్ధిపై చర్చిద్దాం

(మొదటి తరువాయి)

భవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓటమి ఖాయమని రేవంత్‌కు అర్థమైందని సెటైర్లు గుప్పించారు. అందుకే తనపై రేవంత్‌రెడ్డి వ్యక్తిగత దూషణలకు దిగారని ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తప్పదని భావించి.. రేవంత్‌రెడ్డి తనపై విమర్శలు చేస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. ఆయన కంటే గట్టిగా తాను మాట్లాడగలనని... రేవంత్‌రెడ్డికి సమాధానం చెప్పే సత్తా తనకు ఉందని స్పష్టం చేశారు. కానీ తమ అధినేత కేసీఆర్ సూచనల తోనే రేవంత్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణలకు తాను దిగటం లేదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు చెప్పాలని కేసీఆర్ తనకు చెప్పారని పేర్కొన్నారు. తనను వ్యక్తిగతంగా విమర్శించిన.. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి రేవంత్‌రెడ్డిని తాను గౌరవిస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్, జూబ్లీహిల్స్ అభివృద్ధిపై రేవంత్‌రెడ్డి చర్చకు రావాలని సవాల్ విసిరారు. హోంశాఖను పర్యవేక్షిస్తున్న రేవంత్‌రెడ్డి హయాంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఫైర్ అయ్యారు. హైదరాబాద్‌లో గన్, డ్రగ్ కల్చర్ పెరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్.. చెత్త సిటీ, క్రైం సిటీగా మారిందని విమర్శించారు. అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్లు కేసీఆర్ హయాంలోనే నిర్మించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని ఫ్లై ఓవర్లు కట్టారో చెప్పాలని సవాల్ విసిరారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో వంద లింకు రోడ్లు నిర్మించామని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రోడ్లపై ఉన్న ఒక గుంత కూడా ఎందుకు పూడ్చలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం అంటే కటింగ్ మాస్టర్ మాదిరిగా రేవంత్ వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ సిటీలో మళ్లీ తాగునీటి కష్టాలు తెచ్చింది కాంగ్రెస్ సర్కార్‌నేనని విమర్శించారు. చెత్త సమస్య పరిష్కారానికి స్వచ్ఛ హైదరాబాద్ కార్యక్రమానికి తాము శ్రీకారం చుట్టామని నొక్కిచెప్పారు. మెట్రో నిర్మించిన ఎల్అండ్ టీని సీఎం రేవంత్‌రెడ్డి బెదిరించారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో ఫ్లైల ఓవర్లు,




అండర్‌పాసులు నిర్మించామన్నారు. రేవంత్ ప్రభుత్వం కనీసం రోడ్లపై పడిన గుంతలనైనా పూడ్చిందా? అంటూ ప్రశ్నించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చేదెవరో ప్రజలందరికీ తెలుసునని, కాంగ్రెస్ హయాంలో మంచినీటి కష్టాలు మొదలయ్యాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో హైదరాబాద్‌ను క్లీన్ సిటీగా మార్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌ను మురికికూపంగా మార్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో పవర్ హాలీడేలు విధించేవారని, కేసీఆర్ పాలనలో24గంటలు నాణ్యమైన కరెంట్ అందించామన్నారు. కేసీఆర్ హయాంలో విద్యుత్ వెలుగులు నిండాయని, గ్రీన్ సిటీ ఆఫ్ ది వరల్డ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దామన్నారు. 16వేల నర్సరీలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేశామన్నారు. హెచ్‌సీయూలో జీవవైవిధ్యాన్ని నాశనం చేసిన ఘనత రేవంత్‌రెడ్డిదని అన్నారు. రేవంత్ బెదిరింపులకు ఎన్నో పరిశ్రమలు తరలిపోతున్నాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వాన్నంగా మారాయని విమర్శించారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి ఇక్కడ డ్రగ్స్ దందాను పట్టుకున్నారని, రూ.12వేల డ్రగ్స్ దొరికితే పట్టింపులేదా?.. తెలంగాణ ముఖ్యమంత్రి, పోలీసులు ఏం చేస్తున్నారని నిలదీశారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి రిపోర్ట్‌ను ఇంటింటికీ పంపిస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.5,328 కోట్లు ఖర్చు చేశామని.. మెట్రోపై రూ.1,722 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఎస్ఆర్‌డీపీ కింద రూ.333కోట్లతో షేక్‌పేట ఫ్లై ఓవర్‌ను నిర్మించామని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేశామన్నారు. ఎర్రగడ్డలో రూ.900 కోట్లతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మించామన్నారు. వెయ్యి పడకలతో టిమ్స్ ఆసుపత్రిని నిర్మించింది వాస్తవం కాదా? అంటూ ప్రశ్నించారు. జీహెచ్ఎంసీ పరిధిలో లక్ష డబుల్ బెడ్‌రూంలు కట్టామని, రెహ్మత్‌నగర్‌లో కట్టిన 3600 డబుల్ బెడ్‌రూంలను పంపిణీ చేశామన్నారు. ప్రైవేట్ వాళ్లు కడితే ఒక్కో డబుల్ బెడ్‌రూంకు రూ.కోటి ఛార్జ్ చేసేవారన్నారు. ఆసరా పెన్షన్, కల్యాణలక్ష్మి కింద దాదాపు రూ.600 కోట్లు అందించామన్నారు. 106 మందికి దళితబంధు అందించామన్నారు. పండుగల కోసం 14కోట్లు అందించామని, అన్నపూర్ణ భోజనాల కోసం రూ.2కోట్లు చెల్లించినట్లు వివరించారు. మైనారిటీల కోసం 204 గురుకులాలను ఏర్పాటు చేశామని, రూ.51కోట్లతో గురుకులాలన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బోరబండలో సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.87కోట్లు ఖర్చు చేశామని, రూ.17కోట్లతో ఫంక్షన్ హాలు నిర్మించినట్లు తెలిపారు. రూ.455 కోట్లతో పది సబ్‌స్టేషన్లను కట్టామని, జూబ్లీహిల్స్‌లో విద్యుత్ నిర్వహణ కోసం రూ.505కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఇంటింటికీ తాగునీరు ఇచ్చేందుకు రూ.30కోట్లు ఖర్చు చేశామన్న కేటీఆర్.. రూ.180కోట్లు మంచినీటి కోసం ఖర్చు చేసినట్లు చెప్పుకొచ్చారు. పార్కుల నిర్వహణకు రూ.20కోట్లు, డీఆర్ఎఫ్ పెట్టి ప్రజలకు సహాయక చర్యలు అందించామన్నారు. బీఆర్ఎస్ హయాంలో రూ.5328 కోట్లు ఖర్చు చేస్తే.. రెండేళ్ల రేవంత్ పాలనలో ఎంత ఖర్చు చేశారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రెండేళ్లలో చేసిన అభివృద్ధిని చూపించి రేవంత్ ఓట్లు అడగాలని, గోపీనాథ్ వేసిన శిలాఫలకం జూబ్లీహిల్స్‌లో ఎక్కడికి పోయినా కనిపిస్తుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో 34 అవార్డులు వచ్చాయని.. రేవంత్ పాలనలో ఎన్ని వచ్చాయని ప్రశ్నించారు. ప్రజలే న్యాయనిర్ణేతలని.. జూబ్లీహిల్స్‌లో సరైన జవాబిస్తారన్నారు.

# డొనాల్డ్ ట్రంప్ పార్టీకి గట్టి షాక్

(మొదటి తరువాయి)

ఎన్నికల్లో ఘన విజయం సాధించి మేయర్ అభ్యర్థిగా నిలిచారు. తాజాగా జరిగిన మేయర్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమోపై మమ్దానీ విజయం సాధించారు. ఒక ఉన్నత కుటుంబం నుంచి స్వయం ప్రకటిత ప్రజాస్వామ్య సోషలిస్ట్ అయిన మమ్దానీ భారత సంతతికి చెందిన తల్లిదండ్రులకు ఉగాండాలో జన్మించాడు. ఏడేళ్ల నుంచి అమెరికాలో ఉంటున్నారు. 2018లో సహజ పౌరసత్వం పొందారు. మరోవైపు వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ రేసులో భారత సంతతికి చెందిన డెమోక్రటిక్ అభ్యర్థిని గజాలా హాష్మీ విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి జాన్ రీడ్‌పై భారీ మెజారిటీతో గెలుపొందారు. హాష్మీ 15వ సెనెటోరియల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వర్జీనియా సెనేట్‌లో పనిచేసిన మొదటి ముస్లిం, తొలి దక్షిణాసియా అమెరికన్ గజాలా. ఇలా న్యూయార్క్ నగర మేయర్ పదవికి జరిగిన ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీకి చెందిన జొహ్రాన్ మమ్‌దానీ గెలిచి చరిత్ర సృష్టించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎత్తులను చిత్తు చేస్తూ 34 ఏళ్ల జొహ్రాన్ మేయర్ గా విజయం సాధించారు. ఈ పదవి దక్కించుకున్న తొలి భారత-అమెరికన్ ముస్లిం ఈయనే. భారతీయ మూలాలున్న మమ్‌దానీ మరెవరో కాదు.. బాలీవుడ్ ప్రముఖ దర్శకురాలు మీరా నాయర్ కుమారుడే. జొహ్రాన్ మమ్‌దానీ 1991 అక్టోబరులో ఉగాండాలోని కంపాలాలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులిద్దరూ భారత మూలాలున్న వ్యక్తులే కావడం విశేషం. తల్లి మీరా నాయర్ పంజాబీ హిందూ మహిళ.



భారత దిగ్గజ దర్శకుల్లో ఆమె ఒకరు. 'సలామ్ బాంబే', 'మాన్‌సూన్ వెడ్డింగ్' వంటి ప్రముఖ చిత్రాలతో అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. తండ్రి మహ్మద్ మమ్‌దానీ గుజరాతీ ముస్లిం. బాంబేలో జన్మించిన మహ్మద్ మమ్‌దానీ ఆ తర్వాత ఉగాండాకు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. ఈయన విద్యావేత్త. జొహ్రాన్ మమ్‌దానీకి ఐదేళ్ల వయసు ఉన్నప్పుడు ఆయన కుటుంబం దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌కు మారింది. ఆ తర్వాత రెండేళ్లకే న్యూయార్క్‌కు మకాం మార్చి అక్కడే స్థిరపడింది. సైన్స్, ఆఫ్రికన్ స్టడీస్‌లో జొహ్రాన్ మమ్‌దానీ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. జొహ్రాన్ మమ్‌దానీ రాజకీయ విజయాల వెనుక తల్లిదండ్రుల పాత్రే ఎక్కువ. ముఖ్యంగా తల్లి మీరా నాయర్ జీవితం నుంచే ఆయన ఎన్నో పాఠాలు నేర్చుకున్నారు. నాలుగు దశాబ్దాల తన సుదీర్ఘ కెరీర్‌లో ఆమె ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. సంప్రదాయ వాద, మూస సిద్ధాంతాలను సవాల్ చేస్తూ ముందుకుసాగారు. తన జీవిత అనుభవాలను ఒక్కగానొక్క కొడుకు జొహ్రాన్‌కు పాఠాలుగా చెప్పారు. 'మన కథలను తర్వాతి తరానికి మనం చెప్పకపోతే ఇంకెవరు చెబుతారు' అనేది ఆమె సిద్ధాంతం. ఆమె చెప్పిన కథలే జొహ్రాన్ రాజకీయ ప్రయాణానికి మూలస్తంభాలుగా నిలిచాయి. అణచివేతకు గళమెత్తాల్సిందే అనే నినాదంతో జొహ్రాన్ రాజకీయాల్లోకి వచ్చారు. 2020లో తొలిసారి న్యూయార్క్ అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇప్పుడు న్యూయార్క్ నగర మేయర్‌గా విజయం సాధించి మరో చరిత్ర సృష్టించారు. మమ్‌దానీ విజయం అధ్యక్షుడు ట్రంప్ పాలనకు గట్టి ఎదురుదెబ్బగా మారింది. ఈ ఎన్నికల్లో ఆయనను అడ్డుకునేందుకు రిపబ్లికన్ నేతలు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించ లేదు. రిపబ్లికన్ల విధానాలను తీవ్రంగా వ్యతిరేకించే మమ్‌దానీ.. తన ప్రచారంలో పదునైన విమర్శలతో ఓటర్లను ఆకట్టుకున్నారు. దీంతో ట్రంప్ స్వయంగా రంగంలోకి దిగాల్సి వచ్చింది. మమ్‌దానీ ఎన్నికల్లో గెలిస్తే న్యూయార్క్ సిటీకి ఫెడరల్ సాయం అందదని ఓ దశలో అధ్యక్షుడు హెచ్చరించారు కూడా..! యూదు వ్యతిరేకి అంటూ రిపబ్లికన్లు ఆయనపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. వాటన్నింటికి ఎదురొడ్డి నిలిచిన మమ్‌దానీ.. ఓటర్ల దృష్టిని ఆకర్షించడం పైనే ప్రధానంగా దృష్టిపెట్టారు. ఉచితాలు, హామీలతో ప్రచారం చేశారు. అవన్నీ కలిసొచ్చి మమ్‌దానీ విజయం సాధించారు.

# బీహార్‌లో నేడు తొలిదశ పోలింగ్

(మొదటి తరువాయి)

నియోజకవర్గాల్లో గురువారం జరుగనుంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటలతో ముగుస్తుంది. కొన్ని నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో మాత్రం ముందస్తు జాగ్రత్తగా సాయంత్రం 5 గంటలకే పోలింగ్ ముగుస్తుంది. తొలి విడత పోలింగ్ జరుగనున్న నియోజకవర్గాల్లో అందరి దృష్టి ప్రధానంగా వైశాలి జిల్లాలోని రఘోపూర్ అసెంబ్లీ నియోజకవర్గంపై ఉంది. ఇక్కడి నుంచి ఆర్జేడీ నుంచి 'మహాగఠ్‌బంధన్' ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్ పోటీ చేస్తున్నారు. రెండు సార్లు వరుసగా రఘోపూర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ఆయన హ్యాట్రిక్ విజయం కోసం బరిలో ఉన్నారు. గతంలో ఆ నియోజకర్గానికి తేజస్వి తండ్రి లూలూప్రసాద్ యాదవ్ రెండుసార్లు, తల్లి రబ్రీదేవి మూడుసార్లు ప్రాతినిధ్యం వహించారు. ఇద్దరూ రఘోపూర్ నుంచి గెలిచే ముఖ్యమంత్రులు అయ్యారు. మహూవా నియోజకవర్గం కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. లాలూ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ కొత్తగా ఏర్పాటు చేసిన 'జన్‌శక్తి జనతా దళ్' నుంచి పోటీ చేస్తున్నారు. ఈ ఏడాది మొదట్లో ఆర్జేడీ నుంచి తేజ్ ప్రతాప్ బహిష్కరణకు గురయ్యారు. ఇటీవల జన్‌సురాజ్ కార్యకర్త దులార్ చంద్ యాదవ్ హత్యకు గురైన మొకామా నియోజకవర్గంలోనూ ఓటర్లు ఎవరికి పట్టం కడతారనే ఆసక్తి నెలకొంది. ఈ హత్య కేసులో అరెస్టయిన అనంత్ సింగ్ మొకామా నుంచి జేడీయూ టిక్కెట్‌పై పోటీలో ఉన్నారు. ఆయన తరఫున కేంద్ర మంత్రి లలన్ సింగ్ ప్రచారం చేశారు. కాగా, గురువారంనాడు పోలింగ్ జరుగనున్న తారాపూర్ నియోజకవర్గంపైనా ఆసక్తి నెలకొంది. ఇక్కడి నుంచి ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు సామ్రాట్ చౌదరి పోటీలో ఉన్నారు. గురువారంనాడు పోలింగ్ జరుగనున్న తొలి విడత ఎన్నికల్లో 1,314 మంది అభ్యర్థులు తమ అదృష్టం పరీక్షించుకోనున్నారు. 3.75 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 50,000కు పైగా పోలింగ్ స్టేషన్లను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. మహిళల కోసం 1,000కు పైగా ప్రత్యేక బూత్‌లు ఏర్పాటు చేసింది. ఓటర్ ఐడీ కార్డు లేకపోతే ఆధార్, పాన్, పెన్షన్ కార్డు, డ్రైవర్ లైసెన్స్ వంటి 11 పత్రాలు ఉపయోగించుకునే అవకాశాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కల్పించింది. భద్రత కోసం పోలీసులు, కేంద్ర బలగాలతో కలిపి 50,000 వేల మందిని మోహరించింది. డ్రోన్లు, సీసీటీవీల పర్యవేక్షణలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు జరిగాయి. అసెంబ్లీ ఎన్నికల పోరు ప్రధానంగా ఎన్డీయే, ఇండియా కూటమి మధ్యనే ఉంటుందనే అంచనా ఉండగా, ప్రశాంత్ కిషోర్ జన్‌సురాజ్ పార్టీ కూడా అన్ని స్థానాల్లోనూ పోటీకి దిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 8 సభల్లో పాల్గొనగా, రాహుల్ 14 సభల్లో, నితీష్ 41 సభల్లో, తేజస్వి అత్యధికంగా 96 సభల్లో పాల్గొన్నారు. కాగా, రెండో విడత పోలింగ్ 122 నియోజకవర్గాల్లో నవంబర్ 11న జరుగనుంది. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

# కోకో శిక్షణా శిబిరాన్ని సందర్శించిన పాపిశెట్టి రాము



**కల్వకుర్తి, నవంబర్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కల్వకుర్తి పట్టణంలో గత పది రోజులుగా కోకో క్రీడపై ప్రత్యేక శిక్షణా శిబిరం ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన యువ క్రీడాకారులు శ్రద్ధగా శిక్షణ పొందుతూ తమ ప్రతిభను మెరిపిస్తున్నారు. ఈ శిబిరాన్ని ముఖ్య అతిథిగా సందర్శించిన సామాజికవేత్త, పాపిశెట్టి రాము క్రీడాకారులతో ఆత్మీయంగా మమేకమై, జీవితంలో క్రీడా విలువలపై చక్కటి సూచనలు చేశారు. క్రీడలు క్రమశిక్షణ, పట్టుదల, పరస్పర సహకారం వంటి విలువలు వ్యక్తిత్వ వికాసానికి మార్గదర్శకమని ఆయన వివరించారు.ఆయనతో పాటు మహబూబ్‌నగర్ జిల్లా కోశాధికారి మధుకుమార్ కూడా శిబిరాన్ని సందర్శించి, క్రీడాకారులకు ప్రేరణాత్మకంగా మాట్లాడారు. శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు గోకమల్ల రాజు, పీడీలు పురం చందు, ప్రకాష్, జగన్ తదితరులు తమ కృషితో శిబిరాన్ని శ్రద్ధాభక్తులతో నడిపిస్తున్నారు.ఈ సందర్భంగా సీనియర్ క్రీడాకారులు బాలరాజ్, శ్రీశైలం, మహేష్ తదితరులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు.

# జూబ్లీహిల్స్ లో గులాబీ జెండా ఎగరడం ఖాయం...



**జూబ్లీహిల్స్, నవంబర్ 05(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వెంకటగిరిలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన మాగంటి సునీత గోపినాథ్ ప్రచారం నిర్వహించారు. యూసఫ్ గూడ డివిజన్ పరిధిలోని వెంకటగిరిలో స్థానిక కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, డివిజన్ అధ్యక్షులు నీలం సంతోష్ ముదిరాజ్ తో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపినాథ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారితో పాటు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ జెడ్పి చైర్ పర్సన్ తుల ఉమా, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా, సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ, కంటోన్మెంట్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే నివేదిత సాయన్న, స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ప్రచార హోరు

**నవీన్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**ఎలిగేడు, నవంబర్ 5(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం పార్టీ శ్రేణులు పటిష్టంగా కృషి చేస్తున్నాయి. బుధవారం నాడు సోమాజిగూడ డివిజన్‌లోని ఎల్లారెడ్డిగూడ ప్రాంతంలో పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణ రావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నవీన్ యాదవ్ విజయం జూబ్లీహిల్స్ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా స్థానిక సమస్యల పరిష్కారం, పథకాల అమలు మరింత వేగవంతమవుతుంది" అని ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రచారంలో ఎమ్మెల్యే నేరుగా ప్రజలతో మమేకమవుతూ, అభ్యర్థి గెలుపు అవసరాన్ని వివరించారు. "చేతి గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్‌ను గెలిపించండి" అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ కి ఓటు వేయండి

**సిహెచ్ యాదయ్య**



**మహేశ్వరం, సెప్టెంబర్ 5(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జూబ్లీహిల్స్ ప్రచారంలో పాల్గొన్న మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే జూబ్లీహిల్స్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది" అని తెలిపారు.ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరిగిందని, ఉచిత బస్సు, 500 గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంట్ వంటి సంక్షేమ పథకాలు అందాయని గుర్తు చేశారు. భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# డబిల్ గూడ రహదారి నిర్మాణం కోసం బీజేపీ ధర్నా



**(మహేశ్వరం, నవంబర్ 5 – నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మహేశ్వరం మండలంలోని డబిల్ గూడ ప్రధాన రహదారి గుంతలతో మయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో, ప్రధాన కార్యదర్శి బత్తుల ఉపేందర్ నేతృత్వంలో చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పక్షపాత ధోరణితో రోడ్డు పనులు నిలిపివేశారని ఆరోపించారు. ముఖ్య అతిథి కుండే వెంకటేష్ మాట్లాడుతూతక్షణమే పనులు ప్రారంభించకపోతే ప్రతి చోట ఆమెను అడ్డుకుంటామని హెచ్చరించారు. ధర్నాలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో సమతా ప్రకాష్



**జూబ్లీహిల్స్, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జూబ్లీహిల్స్ ప్రచారంలో మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ నేతృత్వంలో మహిళలు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉచిత బస్సు,500 గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉద్యోగాల కల్పన వంటి పథకాలు అమలయ్యాయని తెలిపారు.ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం జరిగిందని, అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జగద్గిరిగుట్ట బస్టాండ్ వద్ద యువకుడిపై హత్యాయత్నం

**జగద్గిరిగుట్ట, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని బస్టాండ్ వద్ద ఓ యువకుడిపై ఇద్దరు వ్యక్తులు కత్తులతో దాడి చేసిన ఘటన కలకలం రేపింది. యువకుడు తీవ్రంగా గాయపడగా, స్థానికులు అతడిని ఆస్పత్రికి తరలించారు. దాడి చేసిన వ్యక్తులు పరారయ్యారు.పట్టపగలే హత్యా యత్నం జరిగిన ఈ ఘటనకు పాతకక్షలే కారణమని సమాచారం. బాధితుడు, నిందితుడు ఇద్దరూ రౌడీషీటర్లుగా గుర్తింపు పొందినట్లు తెలుస్తోంది. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# జూబ్లీహిల్స్ లో మాగంటి సునీత గెలుపుతోనే జైత్రయాత్ర ప్రారంభం...

**సోమాజిగూడ డివిజన్ లో జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ తో కలిసి కేటీఆర్ రోడ్ షో...**



**సోమాజిగూడ, నవంబర్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కార్యకర్తలల్లో జోష్ నింపిన కళాకారుల ధూంధాం కార్యక్రమం అధిక సంఖ్యలో పాల్గొని రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు... హామీలు అమలు చేయని కాంగ్రెస్ పార్టీని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బొంద పెట్టడం ఖాయం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జోష్యం చెప్పారు. పథకాలు అమలు చేయకుండా కాంగ్రెస్ దొంగలు అని కేటీఆర్ ఆరోపించారు. పేద ప్రజలకు ఒక న్యాయం పెద్దలకు ఒక న్యాయమా ముఖ్యమంత్రి, పేద ప్రజల ఇండ్లను నీకు కూల్చబుద్ధి అయింది అని ప్రశ్నించారు. ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉన్న మీ మంత్రుల ఇండ్లను ఎందుకు కూల్చడం లేదనీ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకుంటే పథకాలను ఆపేస్తావా అని, ప్రజలను భయపెట్టి ఓట్లను దండుకోవాలనుకోవడం సిగ్గుచేటనీ కేటీఆర్ ధ్వజమెత్తారు.

# కార్తీక పౌర్ణమి సందర్బంగా శివాలయంలో మహిళల దీపారాధన





**మహబూబాబాద్, నవంబర్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని శివాలయంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉసిరికాయలు, పిండి, నేతి వత్తులతో దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో దీపారాధన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివ నామస్మరణతో ఆలయం మారుమోగింది.ఏడాది పొడవునా దీపారాధన చేసిన ఫలితాన్ని ఈ ఒక్కరోజు 365 నేతి వత్తులతో దీపాలు వెలిగించి మహిళలు తమ మొక్కులు చెల్లించుకున్నారు. శివాలయాల్లో నేతి వత్తులతో దీపాలు వెలిగించడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని, సుఖసంతోషాలతో జీవితం సాగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

# వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మంచాల, ఇబ్రహీంపట్నం గ్రామాల్లో ఐకేపీ సెంటర్ల ద్వారా ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ఈరోజు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు.
**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ**
"రైతుల శ్రమకు గౌరవం కలిగించే విధంగా ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. మద్దతు ధరకు నేరుగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడం ద్వారా మధ్యవర్తిత్వాన్ని తొలగించాం. ప్రతి గింజకు న్యాయమైన ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నాం. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం" అని పేర్కొన్నారు.



మంచాల మండలం లోని ఆరుట్ల గ్రామం లో శ్రీ శ్రీ శ్రీ బుగ్గరామ లింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి.


# ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు

**కరీంనగర్, నవంబర్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కరీంనగర్ జిల్లా అంతటా రేపు అన్ని మండల కేంద్రాలలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలు తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం మరియు టీ- సాట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడనున్నాయి. విద్యార్థులలో సృజనాత్మకత, వక్తృత్వం, విజ్ఞానపాటవాన్ని వెలికితీయాలనే లక్ష్యంతో నిర్వహించబడుతున్న ఈ పోటీల్లో వ్యాసరచన, బాలవక్త ఉపన్యాసం, క్విజ్ పరీక్షలు నిర్వహించనున్నారు. మండల కేంద్రంలోని ఎంపికైన పాఠశాలలో ప్రతి ఉన్నత పాఠశాల నుండి బాలవక్త పోటికి ఒకరు, వ్యాసరచనకు ఒకరు, క్విజ్ పోటికి నలుగురు విద్యార్థులు పాల్గొననున్నారు. 'విద్యార్థి దశలో క్రమశిక్షణలో తల్లిదండ్రుల పాత్ర" అనే అంశంపై బాలవక్త పోటీ, "ప్లాస్టిక్‌ను నిషేధించండి - పర్యావరణాన్ని రక్షించండి" అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించబడుతుంది. కరెంట్ అఫైర్స్‌తో పాటు వివిధ విద్యా విభాగాలపై క్విజ్ పరీక్షలు నిర్వహించనున్నారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలతో పాటు బహుమతులు అందజేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు శ్రీ నలుమాసు సుదర్శనం, ప్రధాన కార్యదర్శి శ్రీ రాపల్లి శ్రీనివాస్, కోశాధికారి శ్రీమతి అనురాధ తెలిపారు. ఈ కార్యక్రమాలు మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని వారు పేర్కొన్నారు.

# చల్లంగా దీవించూ మైసిగండి మైసమ్మతల్లి

- వైభవంగా ప్రారంభమైన ఉత్సవాలు
-శ్రీ రాధాకృష్ణ శర్మ, వేదపండితుల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు
- భారీగా తరలివచ్చిన భక్తులు





**కడ్తాల్, నవంబర్ 5 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ అమ్మవారి ఉత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. కార్తీక పౌర్ణమి విశిష్టతమైన రోజు అమ్మవారికి కుంభాభిషేకం, క్షరాభిషేకం, తైలాభిషేకం, వివిధ రకాల పూలు, గజమాలలతో అభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో వేదపండితుల మద్యం ఉత్సవాలు భక్తి శ్రద్దలతో ప్రారంభమయ్యాయి. ఉత్సవాల ప్రారంభంలో ఆలయ ట్రస్టీ చైర్ పర్సన్ సిరోలి పంతు, ఈఓ శ్నేహలత, ఏసిపి రంగనాథ్, కల్వకుర్తి ఆర్డీఓ జనార్దన్ రెడ్డి, తహశీల్దార్ జ్యోతి, పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పిటిసిలు దశరథ్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచి లక్ష్మీ నర్సింహారెడ్డి, శ్రీరాములు, అమ్రు నాయక్, పాండు నాయక్, జావర్ లాల్, లింగప్ప, భాస్కర్, అరుణ్, పూజారులు యాదగిరి, అమూల్యపాటి, సంతోష్ శర్మ, జైనన్ ప్రకాష్, వెంకటరమణ, బిచ్యా నాయక్, శ్రీరాములు, ఆలయ సిబ్బంది కృష్ణ, చంద్రయ్య, రాములు, శ్రీనివాసులు, శ్రవణ్, వెంకటేష్, రవి, భక్తులు పాల్గొన్నారు.

# నాగలింగేశ్వర ఆలయంలో కార్తీక పౌర్ణమి మహోత్సవాలు



**ఎలిగేడు, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారంగా పేరుగాంచిన రాకలదేవ్ పల్లె, రాములపల్లెలోని నాగలింగేశ్వర ఆలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ వ్రతాలు, నోములు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారికి దీపారాధన, విశేష పూజలు నిర్వహించారు. శివ నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం భక్తి పరవశంతో నిండిపోయింది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎలిగేడు ఎస్ఐ మధుకర్, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు. కార్తీక మాసంలో జరిగిన ఈ మహోత్సవం భక్తుల హృదయాలను పరవశింపజేసింది.


# ఎంపీడీవో ని మర్యాదపూర్వకంగా కలిసిన అధికారులు నాయకులు...



**ఓర్వకల్లు నవంబర్ 5(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఓర్వకల్ నూతన ఎంపీడీవో గా నాగ అనసూయ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆమెకు మండల విద్యాశాఖ అధికారి ఓంకార్ యాదవ్, ఆర్డబ్ల్యూఎస్ ఏ శ్రీనివాసులు, టిడిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి, గుట్టపాడు సర్పంచ్ నర్ల మోహన్ రెడ్డి పుష్ప గుచ్ఛాన్ని అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఇక్కడ సమస్యలపై నాయకులు ఆమెకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


# అన్నదానం ఓ గొప్ప ధార్మిక పుణ్యఫలం

-కడ్తాల శివాలయంలో మారుమోగిన అయ్యప్ప స్వామి నామస్మరణ
- గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 60 రోజుల పాటు నిత్య అన్న ప్రసాద (భిక్ష ) కార్యక్రమాన్ని ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా



**కడ్తాల్, నవంబర్ 5 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
అన్నదానం ఓ గొప్ప ధార్మిక పుణ్యఫలం అని ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని భూమి మీద జీవించే ప్రతి మానవుడు దైవానుగ్రహం కోసం పరితపించాలని డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు. బుధవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని కడ్తాల్ పట్టణ శివాలయ ఆవరణలో అయ్యప్ప మాల ధరించిన స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. ఆ ఆవరణ అంతా అయ్యప్ప నామస్మరణతో మారు మోగింది.. డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్, కడ్తాల సింగల్ విండో చైర్మన్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిత్య అన్న ప్రసాద (భిక్ష) కార్యక్రమాన్ని స్వాములతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం 12 : 30 నిమిషాల నుంచి 3 : 30 వరకు బిక్ష కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతి మానవుడు చెడుకు దూరంగా ఉంటూ.. భక్తి భావం పెంపొందించుకోవాలని సూచించారు. గత 10 సంవత్సరాలుగా గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అయ్యప్ప మాలదరణ స్వాములే కాకుండా ఆంజనేయ ఇతర మాల ధరించిన స్వాములకు నిత్య అన్న ప్రసాద (బిక్ష) కార్యక్రమాన్ని డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ శ్రీకారం చుట్టారన్నారు. నవంబర్ 5 నుంచి ప్రారంభమైన నిత్య అన్న ప్రసాద (భిక్ష )కార్యక్రమం 60 రోజులపాటు దిగ్విజయంగా కొనసాగించేందుకు గంప లక్ష్మయ్య ట్రస్ట్ చైర్మన్ వెంకటేష్ గుప్తా ముందుకు వచ్చి పది సంవత్సరాలు పూర్తయింది అన్నారు. ప్రతిరోజు వివిధ మాల ధారణ స్వాముల కోసం బిక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేసి ఆశీర్వదించాలన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కిరణ్, నవీన్ వారి కుటుంబ సభ్యులు, గురు స్వాములు భీముడు విజయ్, సైదులు, రాజు, శ్రీశైలం పాల్గొన్నారు.

# మైసిగండి దేవస్థానానికి విరాళం అందచేసిన విజితా రెడ్డి దంపతులు



**వెల్దండ, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కార్తీక పౌర్ణమి సందర్భంగా మైసిగండి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జెడ్పిటిసి డాక్టర్ విజితా రెడ్డి, ఆనంద్ రెడ్డి దంపతులు మైసమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానానికి రూ.25,000 విరాళం అందించారు.ఆలయ కమిటీ శాలువాతో సన్మానించింది. ప్రతి కార్తీక పౌర్ణమికి దర్శనానికి వస్తున్నట్లు తెలిపారు. రైతులు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని దేవుని కోరుకున్నట్లు పేర్కొన్నారు.

# వాసవి దేవాలయంలో తులసి కళ్యాణం





**మహబూబాబాద్, నవంబర్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కార్తీక పౌర్ణమి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా వాసవి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో తులసి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రీమహావిష్ణువు అనుగ్రహం, లక్ష్మీదేవి కటాక్షం లభిస్తుందని భక్తుల విశ్వాసం.ఈ కార్యక్రమంలో చౌడవరపు మోహన్ రావు, ఇమ్మడి రవి, శ్రీరంగం కిషోర్ దంపతులు సహా భక్తులు పాల్గొన్నారు.

# అవగాహన లోపంతో మునిగిన పాఠశాలలు

- శ్రీరాములు





**మహేశ్వరం, నవంబర్ 5(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహేశ్వరం మండల కేంద్రంలో కురిసిన భారీ వర్షాలకు రామచంద్రగూడెం చెరువు గండిపడి గ్రామంలోకి నీరు పోటెత్తింది. మోడల్ స్కూల్, కస్తూర్బా బాలికల పాఠశాల, అగ్నిమాపక కేంద్రం వరద నీటిలో మునిగాయి.ఈ ప్రాంతాలను బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు సందర్శించి, "సబితా ఇంద్రారెడ్డి అవగాహన లోపం వల్లే ఈ దుస్థితి ఏర్పడింది" అని విమర్శించారు. చెరువులు, కుంటలు, కాలువలు మాయమవుతున్నా పట్టించుకోలేదని, లోతట్టు ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టడం వల్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.హైడ్రా అధికారులు వెంటనే పర్యటించి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ఇంటి కల నెరవేరడం కాంగ్రెస్ పార్టీ అందించిన వరం



**అబ్దుల్లాపూర్ మెట్టు,నవంబర్ 05 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్టు లోనీ మండల్ పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలోని తారామతి పేట్ గ్రామంలో ఇందిరమ్మ నూతన ఇంటి తారామతి పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల తొలివిడత ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా పాల కూర్ల కృష్ణవేణి-సోమయ్య నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించి, గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభోత్సవకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని నూతన ఇంటిని ప్రారంభించారు,అనంతరం వారు మాట్లాడుతు పేదల ఇంటి కల నిరవేరడం కాంగ్రెస్ పార్టీ అందించిన వరం అన్నారు,ఈ కార్యక్రమంలోపెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బాట సింగారం సహకార బ్యాంక్ చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డీ తారామతి పేట్ గ్రామ తజా మాజీ సర్పంచ్ మూల మహేష్ గౌడ్, మూల రాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ చేగురి వెంకటేష్, భాస్కర్ గౌడ్, వివిధ గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా కమ్యూనిస్టుల ప్రచారం



**హైదరాబాద్, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాష్ట్ర రాజధానిలో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ గారిని గెలిపించాలని కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.బోరబండ, ఇతర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచారంలో నిరుద్యోగ సమస్యలు, విద్యార్థుల సమస్యలు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వంటి అంశాలను ప్రజలకు వివరించారు. అభివృద్ధి పట్ల స్పష్టమైన దృష్టికోణం లేని టీఆర్ఎస్, బీజేపీ పార్టీలను ఓడించాలని, రాజ్యాంగ విలువలను కాపాడే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ప్రజలను చైతన్యం చేశారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు వివిఎస్ బోసు, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్, ఖైరతాబాద్ సెక్రటరీ మామిడి చెట్ల వెంకటస్వామి, నరసింహ, అఖిలభారత యువజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ చైతన్య, లెనిన్, అనిల్ కుమార్, అరవింద్, భాను చింటూ, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా సత్యనారాయణ వ్రతం



**వెల్దండ, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కార్తీక పౌర్ణమి సందర్భంగా చొక్కానపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ వ్రతాలు జరిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, ఉపాధ్యాయులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

# శ్రీశైలం ఘాట్ రోడ్డులో అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు

-ప్రాణాపాయం తప్పి ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.
-మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్.




**అమ్రాబాద్ నవంబర్ 05.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని నల్లమల అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం పెద్ద ప్రమాదం తప్పింది. శ్రీశైలం వైపు వెళ్తున్న ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు అక్కమ దేవి ఘాట్ రోడ్డులోని కఠిన మలుపు వద్ద అదుపుతప్పి రోడ్డుపై అడ్డంగా తిరిగిపోయింది.వివరాల్లోకి వెళితే హైదరాబాద్ నుండి శ్రీశైలం దిశగా బయలుదేరిన బస్సు వేగం ఎక్కువగా ఉండటంతో అక్కమ దేవి మలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. బస్సు రోడ్డుపై అడ్డంగా తిరిగిపోవడంతో ఘాట్ రహదారిపై రెండు గంటలకు పైగా భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.సమాచారం అందుకున్న పోలీసులు, ఆర్టీసీ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.అదృష్టవశాత్తూ బస్సులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఈ ఘటనతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురైనా చివరికి ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

# మాత మాకేశ్వరి ఆలయంలో కార్తీక పౌర్ణమి మహోత్సవాలు



**కరీంనగర్, నవంబర్ 5(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కార్తీక పౌర్ణమి సందర్భంగా మాత మాకేశ్వరి ఆలయంలో ఈరోజు భక్తిశ్రద్ధలతో మహోత్సవాలు నిర్వహించారు. ఆశ్రమానికి చెందిన అర్చకులు అమ్మవారి పాదులకు ప్రత్యేక పూజలు, పాదుకులకు అభిషేకం, పాదపూజ నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలోని ఉసిరి చెట్టు కింద దీపారాధన, భజనలు, పల్లకీ సేవ, మంగళహారతి ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో 400 మంది భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు నమస్కరించారు.




## జూబ్లీహిల్స్ ప్రచారంలో కల్వకుర్తి బ్లాక్ అధ్యక్షుడు విజయకుమార్ రెడ్డి



**కల్వకుర్తి, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో కల్వకుర్తి కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి పాల్గొన్నాడు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశానుసారం యూసఫ్‌గూడలో గడపగడపకు తిరుగుతూ నవీన్ యాదవ్ గెలుపుకోసం ప్రచారం నిర్వహించాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అందుతున్న లబ్ధులు గురించి ప్రజలకు వివరించాడు. అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థినే గెలిపించాలని విజ్ఞప్తి చేశాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవితం సుసంపన్నమైన జీవితం.



మానవ శరీర నిర్మాణం పరమాణువులతో, అణువు ,అణువులతో ,కణం. కణాలతో కణజాలం . కణజాలాలతో అవయవం .మరియు అవయవాలతో కూడిన శరీర నిర్మాణ వ్యవస్థ.

ఈ మానవ శరీరం దాదాపు 63 లక్షల కోట్ల కణాలతో నిర్మితమైనది. శరీరంలోని అన్ని అవయవాలు సక్రమంగా పనిచేయాలి ఆరోగ్యంగా ఉండాలి అంటే శరీర కణ పోషణ చాలా అవసరం కణాలు ఆరోగ్యంగా ఉండాలి శరీర కణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛమైన గాలి నీరు సంపూర్ణమైన ఆహారం తీసుకోవాలి అందాలి.

కానీ నేడు అది అందని ద్రాక్ష లాగా మారుతూ ఉన్నది .దీనికి గల కారణాలు విశ్లేషించినట్లయితే గత 30 సంవత్సరాల నుండి వ్యవసాయంలో వస్తున్న పెను మార్పుల వలన పెరుగుతున్న జనాభా అవసరాలకు సరిపడా ఆహార ధాన్యాలు అందించడంలో భాగంగా అధిక దిగుబడి మరియు లాభాల కొరకు అధిక మొత్తంలో యూరియా, క్రిమిసంహారకాలు, పురుగుల మందులు, కార్బైడ్ వినియోగం, హైబ్రిడ్ విత్తనాలు,ఆక్సిటోసిన్ ఇంజక్షన్ అధిక పాల ఉత్పత్తి కొరకు వాడకం పెరగడం ద్వారా పర్యావరణంలో కాలుష్యం పెరుగుతావుంది. నేడు పీల్చే గాలి, త్రాగే నీరు, పంటలుపండే భూమి ,కలుషితం కావడం వలన శరీర కణ నిర్మాణ వ్యవస్థకు కలుషితమైన, గాలి ,నీరు, ఆహారం అందుతుంది .దీనివల్ల పౌష్టికాహార లోపం ఏర్పడుతూ రోగనిరోధక శక్తి తగ్గుతుంది. సరైన పోషక ఆహారం తీసుకోవడం వలన శరీరంలో అన్ని అవయవాలు సక్రమంగా పనిచేస్తాయి .అప్పుడు మాత్రమే మనిషి సంపూర్ణమైన ఆరోగ్యంగా ఉంటాడు.నిజం చెప్పాలంటే "ఆరోగ్యమైన మానవ సమాజం దేశానికి వెలకట్టలేని సంపద. "నేడు అనారోగ్యకరమైన జీవనశైలి అసంతులిత ఆహారం జంక్ ఫుడ్ /ఫాస్ట్ ఫుడ్ తీసుకోవడం వలన పోషకాల కొరత ఏర్పడుతుంది. హానికరమైన నూనెలు/ మసాలాలు మన శరీరంలోకి నెట్టి వేయబడుతున్నాయి .జీవనశైలిలో వచ్చిన ఈ విపరీతమైన మార్పుల వలన వయస్సుతో నిమిత్తం లేకుండా క్యాన్సర్ ,మధుమేహం, ఊబకాయం, గుండెపోటు ,అధిక రక్తపోటు, అస్తమా, ఎముకల వ్యాధులు ,ప్రధానంగా వస్తున్నాయి. వస్తున్న వ్యాధులకు పరిష్కార మార్గాలను అన్వేషించినట్లయితే "మందులతో చికిత్స ఒక కోణం అయితే చికిత్స కన్నా నివారణ ముఖ్యం రెండవ కోణం చికిత్స కన్నా నివారణ ముఖ్యం" సంపూర్ణమైన ఆరోగ్యానికి ప్రధానమైన పునాదులు 1. వ్యాయామం 2. పాజిటివ్ యాటిట్యూడ్ 3.తగినంత విశ్రాంతి 4. పౌష్టికమైన ఆహారం, సంపూర్ణమైన ఆహారంలో భాగంగా 40:25:25:10 నిష్పత్తిలో ఫ్రూట్స్& వెజిటేబుల్స్ ,ఫైబర్ & రిచ్ కార్బోహైడ్రేట్స్ ప్రోటీన్స్, ఫ్యాట్స్ అవసరం. మల్టీవిటమిన్స్, మినరల్స్ శరీరానికి ఆహారం అందించలేని సూక్ష్మ పోషకాలను అందించడంలో ఉపయోగపడతాయి. విటమిన్స్ మినరల్స్ శరీర లోపాలను తీర్చడంలో కూడా ఉపయోగపడతాయి. ఒక ఆరోగ్యకరమైన వ్యక్తిగా జీవించాలంటే ఆ వ్యక్తికి రోజుకు 13 రకాల విటమిన్స్ మరియు 11 రకాల మినరల్స్ అవసరం.కానీ మనం తీసుకునే ఆహారంలో రోజువారి ఆహార మెనూలో సాధ్యం కాకపోవచ్చు . కావున మంచి సంపూర్ణమైన ఆరోగ్యవంతమైన వ్యక్తిగా నిలబడాలంటే ఆహారంలో అందని పోషకాలు మల్టీ విటమిన్స్ మినరల్స్ ఫుడ్ సప్లిమెంట్స్ రూపంలో తీసుకోవడానికి అవకాశం కలదు. అభివృద్ధి చెందిన అమెరికా, బ్రిటన్ జర్మనీ... లాంటి దేశాలలో ప్రజలకు ఫుడ్ సప్లిమెంట్స్, వాడకంపై పూర్తిస్థాయిలో అవగాహన ఉంది. కావున జబ్బుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. గత 21 ఇయర్స్ నుండి మన భారతదేశంలో వేస్టీజి కంపెనీ ప్రజలకు ప్రపంచ ప్రమాణాలతో కూడిన ఆరోగ్య ఉత్పత్తులు ఫుడ్ సప్లిమెంట్స్ ను అందిస్తున్నాయి . కావున మన ఆరోగ్యం నిలకడ ఉండటానికి సంపూర్ణ ఆరోగ్య నియమాలు, ఆహార నియమాలు,పాటిస్తూ ఫుడ్, హెల్త్ సప్లిమెంట్స్ మీద అవగాహన ఏర్పరచుకోవడం. సందర్భానుసారంగా డాక్టర్స్ సలహా మేరకు వాడటం ఎంతైనా అవసరం.
"మందులు ఆహారంగా పని చేయకూడదు. ఆహారమే మందులుగా పనిచేయాలి" అని నినాదంతో.

**వ్యాసకర్త**
**కామేపల్లిలక్ష్మయ్య.**

ఎం.ఏ.ఎం.ఎస్ సి
బిఈడి,డిఈడి.
సైన్స్ టీచర్.
హెల్త్ అడ్వైజర్.
దేవరకొండ.నల్లగొండ జిల్లా
Cell:9542311846.



# జూబ్లీహిల్స్ ప్రచారంలో పాల్గొన్న వంగేటి లక్ష్మారెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బూత్ నెంబర్లు 205, 206 పరిధిలోని వెంగల్ రావు నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ రైతు బంధు చైర్మన్, తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం డైరెక్టర్ వంగేటి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ పి కృపేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చంద్రయ్య, తట్టి అన్నారం మాజీ కౌన్సిలర్ పరశురాం, జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ పాలనలో జరిగిన మోసాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ నాయకులు డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు.



# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



**జీడిమెట్ల, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ఆకర్షితులైన సోనియా గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, జీడిమెట్ల వాసులు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్‌లో చేరారు.ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఆరు గ్యారెంటీలు అమలవుతున్నాయని హన్మంత్ తెలిపారు. తెల్ల కార్డుదారులకు సన్న బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలు పేదలకు మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు.అనంతరం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా హాబీబ్, ఫాతిమా నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బ్లాక్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కురుమూర్తి స్వామి ని దర్శించుకున్న డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఏసిపి నరసింహ,ఫిలిం డైరెక్టర్ బివివి చౌదరి,జబర్దస్త్ గుండు మూర్తి

**నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఉమ్మడి మహబూబ్ నగర్:**
కురుమూర్తి స్వామిని దర్శనం చేసుకున్న జిల్లా డిఎస్పి వెంకటేశ్వరరావు హైదరాబాద్ ఏసీపీ నరసింహ ఫిలిం డైరెక్టర్ బివివి చౌదరి జబర్దస్త్ గుండు మూర్తి కురుమూర్తి స్వామి దర్శనం చేసుకోవడం జరిగింది.

# శిశుమందిర్‌లో ఘనంగా కార్తీక పౌర్ణమి యజ్ఞం

**హుస్నాబాద్, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హుస్నాబాద్ శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సరస్వతీ మాత పూజతో ప్రారంభమై గీత యజ్ఞంతో ముగిసిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రధానాచార్యులు పాలరాం శ్రీలత దంపతులు, పోషకులు మెట్టపల్లి కరుణాకర్ దంపతులు యజ్ఞాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి



సిద్ధిపేట్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి అశోక్, పాఠశాల అధ్యక్షులు గౌరిశెట్టి ప్రకాష్, కార్యదర్శి బబ్బుల రవీందర్, ప్రబంధకారిణీ సభ్యులు మాడిశెట్టి హేమలత, ఆచార్యులు, మాతాజీలు, హితైషులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# సుభాష్ నగర్ స్టీల్ బ్రిడ్జ్ పనులకు శ్రీకారం



**కుత్బుల్లాపూర్, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సుభాష్ నగర్ పైప్‌లైన్ రోడ్‌పై ఇరుకు బ్రిడ్జి కారణంగా రెండు దశాబ్దాలుగా ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను పట్టించుకోని అధికారులపై ఆకుల సతీష్ టీం ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కాలనీ వాసులు గత సంవత్సరం నుండి ధర్నాలు, ముట్టడులు నిర్వహించారు.వారి నిరంతర పోరాటం ఫలితంగా నవంబర్ 3న జిహెచ్ఎంసి అధికారులు స్టీల్ బ్రిడ్జ్ పనులకు శ్రీకారం చుట్టారు. ఆకుల సతీష్ మాట్లాడుతూ“ప్రజా సమస్యల పరిష్కారానికి మేము ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటాం” అని తెలిపారు. పనులను నాణ్యత ప్రమాణాలతో, సమయానికి పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను కోరారు.కార్యక్రమంలో పలువురు నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతం



**కరీంనగర్, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కార్తీక పౌర్ణమి సందర్భంగా కరీంనగర్ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బ్రహ్మశ్రీ పారువెళ్ల ఫణిశర్మ ఆధ్వర్యంలో ఉచితంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. 175 మంది దంపతులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిట్టు మల్ల శ్రీనివాస్, కార్యదర్శి కాచం రాజేశ్వర్, కోశాధికారి బొల్లం శ్రీనివాస్, సేవా కన్వీనర్ తాటిపెల్లి సుభాష్, డైరెక్టర్లు, సంఘాల ప్రతినిధులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**రంగారెడ్డి, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అకాల వర్షాలకు రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారని, వ్యవసాయ శాఖ వెంటనే పరిహారం చెల్లించే చర్యలు తీసుకోవాలని బీజేపీ సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తే రైతులకు మేలు జరిగేదని పేర్కొన్నారు. రైతుబంధు ఆలస్యంతో అప్పులు తెచ్చి పంటలు సాగు చేసిన రైతులు ఇప్పుడు మరింత నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుబంధును వెంటనే విడుదల చేయాలని, రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# లోక్ తక్ సరస్సు సందర్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**మణిపూర్, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మణిపూర్ పర్యటనలో భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రపంచంలోనే తేలియాడే జాతీయ ఉద్యానవనంగా పేరొందిన లోక్ తక్ సరస్సును సందర్శించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలిసి బోట్‌లో అరగంటపాటు పరిశీలించారు.భారతదేశంలోనే అతిపెద్ద మంచినీటి సరస్సుగా 250 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న లోక్ తక్, ఫుందిస్ అనే తేలియాడే దీవులతో ప్రసిద్ధి చెందింది. ఇది మణిపూర్ రాష్ట్ర జంతువు సంగై జింకకు నివాస స్థలం. నీటిపారుదల, తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి ఈ సరస్సు ఆధారంగా ఉంది.పర్యాటక అభివృద్ధిపై అధికారులతో చర్చించిన మంత్రి, తగిన ప్రతిపాదనలు పంపితే కేంద్రం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం చుర్ చాంద్ పూర్ జిల్లా అభివృద్ధి, సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# టెన్త్ విద్యార్థులకు బండి సంజయ్ నజరానా



**కరీంనగర్, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 12,292 మంది విద్యార్థులకు పరీక్ష ఫీజు మొత్తాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన వేతనం నుండి చెల్లించేందుకు ముందుకొచ్చారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలు పంపారు. పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్న బండి సంజయ్, గతంలో “మోదీ గిఫ్ట్” పేరుతో 20 వేల మందికి బ్రాండెడ్ సైకిళ్లు పంపిణీ చేశారు. త్వరలో 9వ తరగతి విద్యార్థులకు సైకిళ్లు, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలో ‘మోదీ కిట్స్’ ద్వారా స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్, జామెట్రీ బాక్స్, పెన్ను, పెన్సిళ్లు, స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు.

# నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

**- వెలిచాల రాజేందర్**



**కరీంనగర్, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని, ప్రజల మద్దతు రోజురోజుకు పెరుగుతోందని కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన ప్రచార కార్యక్రమంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. యూసుఫ్ గూడలో నవీన్ యాదవ్, చిన్న శ్రీశైలం యాదవ్‌ను కలిసిన రాజేందర్ రావు, ప్రచార వ్యూహంపై సమాలోచనలు చేశారు.జూబ్లీహిల్స్ ప్రాంతంతో తమ కుటుంబానికి దశాబ్దాల అనుబంధం ఉందని, మిత్రుల బలంతో నవీన్ విజయం ఖాయమని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఓటర్లను ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫీజు భారం తొలగిన కేంద్ర మంత్రి

**తపస్ విజ్ఞప్తితో 25 లక్షల రూపాయల నిధులు మంజూరు**



**కరీంనగర్, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పేద, బలహీన వర్గాల విద్యార్థులపై పరీక్ష ఫీజు భారం తగ్గించేందుకు తపస్ కరీంనగర్ జిల్లా శాఖ చేసిన విజ్ఞప్తికి స్పందించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, పదవ తరగతి విద్యార్థుల వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపునకు రూ.25 లక్షల నిధులు మంజూరు చేశారు. ఒక్కో విద్యార్థికి 125 చొప్పున 20 వేల మంది విద్యార్థులకు ఈ సహాయం అందనుందిఇంతకు ముందు 10 కోట్ల విలువైన 20 వేల సైకిళ్లను ఉచితంగా అందజేసిన మంత్రివర్యులు, మరోసారి విద్యార్థులపై వరాల జల్లు కురిపించారని తపస్ జిల్లా అధ్యక్షులు కట్టా రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు, రాష్ట్ర కార్యదర్శి అంబటి వేణు కుమార్, జిల్లా ఇన్‌చార్జి ఒడ్నాల జగన్మోహన్ సంయుక్తంగా తెలిపారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాలల అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటున్న కేంద్ర మంత్రికి తపస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. విద్యారంగ సమస్యలపై ఇదే సానుకూల దృక్పథంతో జిల్లాను అగ్రగామిగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించింది.

# మహేశ్వరం మండలంలో కుండపోత వర్షం

**-వరద ప్రభావిత ప్రాంతాల్లో మాజీ మంత్రి సబితా పర్యటన**








**మహేశ్వరం, సెప్టెంబర్ 5(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మహేశ్వరం మండలంలోని రామచంద్రగూడెం సహా పలు గ్రామాల్లో కురిసిన భారీ వర్షానికి ముంపు పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉదయం 6 గంటలకే ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. కస్తూర్బా బాలికల పాఠశాలలో చేరిన వర్షపు నీటిని జేసీబీ సహాయంతో తొలగించారు. చెరువుల అలుగు నీళ్లను బయటకు పంపేందుకు నాళాలు నిర్మించాలని అధికారులను ఆదేశించారు. నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని కలెక్టర్‌తో మాట్లాడినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత :

**- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్**



కందికొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ మంత్రి రాథోడ్ సత్యవతి



కురవి వీరభద్ర స్వామి దేవాలయం ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ మంత్రి రాథోడ్ సత్యవతి

**కురవి , నవంబర్ 05 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ ) :**
ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.
కార్తీక పౌర్ణమి సంధ్భంగా మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ కురవి మండల కేంద్రంలో ఉన్న భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారిని మరియు కందికొండ గుట్టపై వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూజల అనంతరం మంత్రి మాట్లాడుతూ... దైనందిన జీవితంలో ప్రజలు ఒత్తిడికి గురికాకుండా ధర్మకార్యాల్లో పాల్గొనాలని, సమాజానికి మేలు జరిగే విధంగా పూజాదికాలు, యజ్ఞయాగాలు వంటి ఆధ్మాత్మిక క్రతువులు నిర్వహించాలని సూచించారు. సామాజిక భేదాలకు అవకాశం ఇవ్వకుండా మన ధర్మాన్ని సమైక్యపరచాలని, సమతాభావన పెంచుకోవాలని తెలిపారు. ధార్మిక అంశాలు మన ధర్మాన్ని సంస్కృతీ, సంప్రదాయాలను కాపాడతాయన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బీఆర్ఎస్ నాయకులు గుగులోత్ శ్రీరామ్ నాయక్,బండ బిక్షం రెడ్డి, ఐలి నరహరి గౌడ్, బొడ శ్రీను నాయక్, మన్యు ప్యాట్నీ,నెహ్రూ నాయక్, అంగోత్ శ్రీకాంత్ నాయక్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,జగదీష్ నాయక్, భద్రు, అర్జున్ చౌహన్, రఘురామ్, సిరి నాయక్, పెదబోయిన రంగన్న, వేణుగోపాల్ రెడ్డి, యాకుబ్, బొమ్మకంటి వెంకట్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా కె.ఎం.పాండు 7వ వర్ధంతి



**చింతల్, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కుత్బుల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దివంగత నేత కె.ఎం.పాండు 7వ వర్ధంతి సందర్భంగా చింతల్ కె.ఎం.పాండు మార్గ్‌లోని బాపూ ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు.వారి తనయుడు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాండు జీవితమంతా ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అంకితమై పనిచేశారని, జీడిమెట్ల పారిశ్రామిక వాడ ఏర్పాటులో ఆయన పాత్ర అపూర్వమని గుర్తు చేశారు.విద్యా విస్తరణ కోసం ఒకేషనల్ కాలేజీ స్థాపన, పాఠశాలల అభివృద్ధి వంటి ఆశయాల సాధనకు పాండు కృషి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మ రక్షణకు సిక్కు గురువుల అంకిత సేవలు

### గురు గోవింద్ సింగ్ జయంతి సందర్భంగా ఆర్ఎస్ఎస్ ప్రత్యేక ప్రార్థనలు



**కరీంనగర్, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సిక్కు మత గురువులు సమాజ హితం, ధర్మ స్థాపన, రక్షణ కోసం నిరంతరంగా కృషి చేశారని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత కార్యకారిణి సభ్యులు బూర్ల దక్షిణామూర్తి పేర్కొన్నారు. గురు గోవింద్ సింగ్ జయంతిని పురస్కరించుకొని బుధవారం కరీంనగర్ పట్టణంలోని గురుద్వారాను ఆర్ఎస్ఎస్ విభాగ్ బాధ్యులు సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బూర్ల దక్షిణామూర్తి మాట్లాడుతూ, గురునానక్ దేవ్ నుంచి పదవ గురువు గురు గోవింద్ సింగ్ వరకు ప్రతి గురువు సమాజ హితం కోసం తమ జీవితాలను అంకితం చేశారని తెలిపారు. సిక్కుల తొమ్మిదవ గురువు గురు తేగ్ బహదూర్ మత స్వేచ్ఛ కోసం అమరులయ్యారని గుర్తుచేశారు. పదవ గురువు గురు గోవింద్ సింగ్ ధైర్యం, సమానత్వం, నిస్వార్థ సేవకు ప్రతీకగా నిలిచారని ఆయన కొనియాడారు. భారతీయ సంస్కృతి, వారసత్వానికి గురు గోవింద్ సింగ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయనను కేవలం సిక్కు మత నాయకుడిగా కాకుండా, భారతదేశ గొప్ప యోధుడిగా, ఆధ్యాత్మిక నాయకుడిగా, భారతీయ సంస్కృతిలో భాగంగా భావిస్తారని వివరించారు. గురు గోవింద్ సింగ్ జీవితం అనేక అంశాల్లో ప్రజలకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు రాజశేఖర్ జి, సుధాకర్ జి, బాల్ రాజ్ జి, భానుజీ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా మహాశక్తి ఆలయంలో భక్తుల రద్దీ



**కరీంనగర్, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కార్తీక పౌర్ణమి సందర్భంగా కరీంనగర్ మహాశక్తి దేవాలయంలో భక్తుల రద్దీ కనిపించింది. పూలతో అలంకరించిన మండపంలో శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం కన్నుల పండుగగా నిర్వహించారు. హంపి శంకరాచార్య పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి ఆశీస్సులతో వేద పండితులు వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వ్రతం వల్ల ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, కుటుంబ శ్రేయస్సు కలుగుతుందని భక్తుల విశ్వాసం. పాపాలు, కష్టాలు తొలగించే పవిత్ర వ్రతంగా పురాణాలు పేర్కొంటున్నాయి. వ్రతంలో పాల్గొన్న దంపతులకు ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదం, ఆశీర్వాదాలు అందించారు. దేవాలయంలో భక్తులు తులసి చెట్టు వద్ద కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించారు. దీపదానం వల్ల కోటి జన్మల పుణ్యం లభిస్తుందని, జ్ఞానాన్ని ప్రసాదించి మోక్షానికి దారి చూపుతుందని హిందూ విశ్వాసం. ఈ సందర్భంగా అనేకమంది భక్తులు దీపదానాలు చేశారు.

## రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి: కమీషనర్ గౌష్ ఆలం



**కరీంనగర్, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుబడి ఉన్నామని, భద్రత పెంపుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. 2023 నుంచి 2025 సెప్టెంబర్ వరకు నమోదైన ప్రమాదాల డేటా ప్రకారం, కేసుల సంఖ్య, మరణాల సంఖ్య తగ్గుముఖం పట్టిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రమాదాలు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో, బ్లాక్ స్పాట్స్ గుర్తించి మెరుగుదల చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ట్రాఫిక్ ఎన్ఫోర్స్‌మెంట్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్/సీట్‌బెల్ట్ నిబంధనలు, సీసీ కెమెరాలు, ఐటీఎస్ సాంకేతికత వినియోగం ద్వారా భద్రతను బలోపేతం చేస్తున్నామని వివరించారు. వాహనదారులు వేగ పరిమితి పాటించాలి, మద్యం సేవించి వాహనం నడపకూడదు, హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి, సెల్‌ఫోన్ వాడకాన్ని నివారించాలి, ట్రాఫిక్ నిబంధనలు గౌరవించాలి అని సూచించారు. "జీవితం అమూల్యమైనది. నిర్లక్ష్యం వల్ల ప్రమాదంలోకి నెట్టవద్దు" అని కమీషనర్ విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

## పదవ డివిజన్‌లో డ్రైనేజీ సమస్యపై ప్రజల ఆగ్రహం



**కరీంనగర్, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కొత్త పదవ డివిజన్‌లో గిద్ద పెరుమాళ్ళ గుడి చౌరస్తా నుంచి కట్ట రాంపూర్ వెళ్లే రోడ్డు లెఫ్ట్ సైడ్ మోరిలో చెత్త పేరుకుపోవడంతో వర్షపు నీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు మున్సిపల్ కమిషనర్ వెంటనే జెసిబి ద్వారా చెత్త తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. డివిజన్ ప్రజల తరఫున కోడూరి రవీందర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేస్తూ, మున్సిపల్ కార్పొరేషన్ డీఈ, ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్‌లకు పలు మార్లు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని విమర్శించారు.

## ఐ.టి.ఐ అభివృద్ధికి రూ.1 కోటి మంజూరు

### -ఎమ్మెల్యే విజయరమణకు ప్రజల కృతజ్ఞతలు



**పెద్దపల్లి, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాల అభివృద్ధికి రూ.1 కోటి నిధులు మంజూరైన నేపథ్యంలో పట్టణ ప్రజానీకం, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఎన్నికల హామీ మేరకు వాకింగ్ ట్రాక్, హైమాక్స్ లైట్లు, టాయిలెట్స్, డ్రైనేజీ వంటి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం పట్ల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే విజయరమణ నిబద్ధతతో నియోజకవర్గ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థి




**కరీంనగర్, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థి కూన మాణికేశ్వర్ (అండర్-17) జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికోదూరులో జరిగిన (ఎస్ జి ఎఫ్) పోటీల్లో మాణికేశ్వర్ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో సంస్థ అగ్రగామిగా నిలుస్తుందని, అన్ని రంగాల్లో చేయూతనివ్వడం జరుగుతోందని తెలిపారు. మాణికేశ్వర్ జాతీయ స్థాయిలో విజయ డంకా మ్రోగించాలని ఆకాంక్షిస్తూ పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఘనంగా దేవ యజ్ఞం



**కరీంనగర్, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కార్తీక పౌర్ణమి సందర్భంగా కరీంనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో దేవ యజ్ఞం ఘనంగా నిర్వహించారు. శ్రీ శంకర్ ఆర్యన్ గారు యజ్ఞం గావించగా, తణుకు మహేష్, బూత్కూరి సతీష్-సౌజన్య దీపిక, కర్నాటి శంకర్-సారిక, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డా. ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. యజ్ఞం ద్వారా దేవతలకు తృప్తి కలిగించడం లక్ష్యమని, వేదమంత్రాల సహితంగా అగ్నివద్ద నిర్వహించబడుతుందని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, విద్యావేత్తలు, భక్తులు పాల్గొన్నారు.

## మళ్లీ వర్షాలతో వరి పంట నష్టపోయిన రైతులు

### రైతులకు నష్టపరిహారం చెల్లించాలంటూ బీజేపీ డిమాండ్



**జమ్మికుంట, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గత వారం తుఫాన్ వల్ల నష్టపోయిన వరి, పత్తి పంటలు ఇంకా కోలుకోకముందే నిన్న కురిసిన వర్షాలతో జమ్మికుంట, కేశవపురం పరిసరాల్లో వరి పంటలు పూర్తిగా కిందపడ్డాయి. నీటిలో మునిగిన వడ్లు ఎర్రబడుతూ మొలకెత్తిపోతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బీజేపీ పట్టణ శాఖ నేతలు కొలకాని రాజు, ఆకుల రాజేందర్ తెలిపారు. ప్రభుత్వాధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటికీ క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకపోవడాన్ని వారు తీవ్రంగా విమర్శించారు. నష్టపోయిన పంటల వివరాలు సేకరించి రైతులకు ఎకరాకు రూ.30,000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కైలాసకోటి గణేష్, బురుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, పొనగంటి రవి, ముకుంద సుధాకర్, అప్పాల రవిందర్, మాదరి శంకర్, విజయ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సుడా చైర్మన్ ప్రచారం



**హైదరాబాద్, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి 97వ డివిజన్ ఎల్లారెడ్డిగూడలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించాలంటూ ప్రజలను కోరారు.ప్రచారంలో సిటీ కాంగ్రెస్ నాయకులు కొట్టె ప్రభాకర్, కీర్తి కుమార్, ఉప్పరి అజయ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

### హెచ్చరించిన కరీంనగర్ రూరల్ సీఐ



**కరీంనగర్, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వల్లంపహాడ్ వాగు నుండి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరిని కరీంనగర్ రూరల్ పోలీసులు తీగలగుట్టపల్లి రైల్వే గేటు వద్ద పట్టుకున్నారు. ఎలబోతారం గ్రామానికి చెందిన పైడి అజయ్, వల్లంపహాడ్‌కు చెందిన భాశవేణి రాజు పై కేసు నమోదు చేసి కోర్టుకు పంపించారు.గతంలో అక్రమ రవాణా చేసినవారు మళ్లీ పట్టుబడితే వారి ట్రాక్టర్లు సీజ్ చేసి కోర్టులో డిపాజిట్ చేస్తామని, పిడి యాక్ట్ నమోదు చేస్తామని రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## అకాల వర్షాలతో

# రైతులకు తీవ్ర నష్టం

### నష్టపరిహారం చెల్లించాలంటూ సిపిఐ డిమాండ్



**తాడూర్, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తాడూర్ మండలంలోని బలన్‌పల్లి, ఐతోల్, పాపకల్లు, ఇంద్రకల్లు, శిరసావాడ, ఎటిదారిపల్లి గ్రామాల్లో అకాల వర్షాల కారణంగా పత్తి, వరి పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.ఎం.డి. ఫయాజ్ తెలిపారు. పంటలు తడిసి ముద్దవడంతో వేల ఎకరాల్లో నష్టం సంభవించిందని పేర్కొన్నారు. రైతులకు తక్షణంగా ఎకరాకు రూ.30,000 చొప్పున నష్టపరిహారం అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రత్యేక అధికారులను నియమించి జిల్లా వ్యాప్తంగా నష్టాన్ని అంచనా వేసి సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి దాంగట్ల వెంకటస్వామి, గ్రామ శాఖ కార్యదర్శి గుల రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బండి లక్ష్మీపతి, మారేడు శివశంకర్, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## యాచారం లో వైభవంగా కార్తీక దీపోత్సవం..

### అధిక సంఖ్యలో హాజరైన భక్తులు







**యాచారం, నవంబర్ 05 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** యాచారం మండలాల్లోని ఆయా ఆలయల్లో కార్తీక పూర్ణిమా సందర్భంగా బుధవారం ఆలయల్లో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని మేడిపల్లి హనుమాన్ దేవాలయం , నందివనపర్తి శ్రీ జ్ఞానసరస్వతి దేవాలయం, కార్తీకపౌర్ణమిని పురస్కరించుకొని జ్ఞానసరస్వతి దేవాలయంలో మేడిపల్లి హనుమాన్ దేవాలయంలో సహస్ర దీపాలంకరణ కార్యక్రమం రాత్రి వైభవంగా కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆయా ఆలయ ఆవరణలో లింగాకారంలో ఏర్పాటు చేసిన దీపాలను వెలిగించి దీపోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిపల్లి లో కార్తీక మాసం విశిష్టత, తదితర వివరాలను అర్చకులు ప్రవీణ్ కుమార్ శర్మ భక్తులకు వివరించారు. భక్తులు మహిళలు పాల్గొన్నారు .

# తుపాన్ ప్రభావంతో వరి పంట నష్టం

### పంట సర్వే వేగవంతం చేసి నష్టపరిహారం చెల్లించాలంటూ రైతుల డిమాండ్



**హుస్నాబాద్, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ మండలం కూచనపల్లి గ్రామంలో తుపాన్ ప్రభావంతో వరి పంట నీట మునిగి నష్టపోయిన పరిస్థితిని రైతులు పరిశీలించారు. పంట నష్ట సర్వేను వెంటనే పూర్తి చేసి ఎకరాకు రూ.40,000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ రైతుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ గత వర్షాలతో చేతికి వచ్చిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం తిరస్కరించబడుతోందని, రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకొని తక్షణమే సర్వే పూర్తి చేసి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కేసి రెడ్డి రాంచంద్ర రెడ్డి, గాల్ రెడ్డి, మంద జానకిరాం రెడ్డి, అవర్ల రాజయ్య, ఇరుగు కొమురయ్య, ఖాతా సమ్మయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు

# లలన్ సింగ్ వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలి

### తెలంగాణ అంబేద్కర్ సంఘం డిమాండ్



**హుస్నాబాద్, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ పట్టణంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాక సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కేంద్రమంత్రి లలన్ సింగ్ పేద ప్రజలను పోలింగ్ బూత్‌లకు రానివ్వకండి అన్న వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని అవమానపరచడమని, ఆయనపై తక్షణమే కేసు నమోదు చేసి ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని, మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ సిద్ధాంతాలను గ్రామ గ్రామాన ప్రచారం చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కమిటీల నిర్మాణం, ర్యాలీలు, ప్రతిజ్ఞా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు తొందూరి ఎల్లన్న బహుజన్, కండే సుధాకర్, నియోజకవర్గ అధ్యక్షులు చింతకింది శంకర్, మండల అధ్యక్షులు బెజ్జంకి బాబు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుగ్గ రామలింగేశ్వరస్వామి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్






**యాచారం నవంబర్ 4 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)** ప్రకృతి ఒడిలో కొలువైన శ్రీస్వయంభూ బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నది యాచారం మండల మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్ అన్నారు . రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి సుమారుగా మూడు కిలోమీటర్ల దూరంలో శ్రీస్వయంభూ వెలసిన శ్రీ శ్రీశ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఉన్న ఆలయం. నిరంతరం పారే సెలయేటి చెంతన లింగేశ్వరుడు స్వయంభువుగా కొలువైన బుగ్గక్షేత్రంలో శివుడికి ప్రీతిపాత్రమైన కార్తీకమాసంలో పౌర్ణమి నుంచి పదిహేను రోజులు జాతర జరుగుతుంది.కార్తీక పౌర్ణమి సంద్భంగా యాచారం మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ... అరణ్యవాసంలో ఉన్న రాముడికి శివుడు ప్రత్యక్షమైన చోటు కాబట్టే ఇక్కడ స్వామి రామలింగేశ్వరుడిగా వెలిసాడని .... పవిత్రమైన సెలయేటి చెంతన వెలసినందున బుగ్గ రామలింగేశ్వరుడిగా పేరొచ్చింది. అడవిలో పుట్టే ఈ ప్రవాహం శివుడిని అభిషేకించడానికే పుట్టిందా అన్నట్లు తూర్పు నుంచి పడమరకు ప్రవహించి తిరిగి అడవిలో ప్రవేశించి అదృశ్యమవుతుంది అని చెప్పారు.ప్రతియేటా కార్తీక పౌర్ణమి కి ప్రారంభమై అమావాస్య వరకు పదిహేను రోజుల జాతర జరుగుతుంది. లింగ పూజలు, స్నానాలు, వ్రతాలు, వనభోజనాలు, కుటుంబం, బంధుమిత్రుల కలయికలు ఉంటాయి అని చెప్పారు.

# నిరుపేదలకు అన్న ప్రసాదం ...





**మహబూబ్ నగర్ 05 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** ఆకలితో ఉన్న నిరుపేదలకు అన్న ప్రసాదం అందించడం అనేది ఒక పవిత్రమైన కార్యమని పాలమూరు వాసి సేవాభూషణ్ అవార్డు గ్రహీత డా.నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. కార్తీకపౌర్ణమి సందర్భంగా ఆకలితో వున్న నిరుపేదలకు అన్నప్రసాద పాకెట్స్ ను పంపిణి చేసిన పాలమూరు వాసి సేవాభూషణ్ అవార్డు గ్రహీత డా.నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ... పవిత్రమైన కార్తీకమాసం అనేది శివారాధన, అభిషేకాలు,ఉపవాసాలు, దీపారాధన,వనభోజనాలు మరియు ధానధర్మాలకు ఎంతో ముఖ్యం. ఈ పవిత్రమైన రోజు మా అమ్మగారు నిచ్చనమెట్ల వరలక్ష్మి స్వయంగా చేసిన ఆహారంను పాలమూరు రైల్వేస్టేషన్ ఆవరణలో ఆకలితోవున్న నిరుపేదలకు కొందరికి మధ్యాహ్న సమయములో భోజనం ఇవ్వడం జరిగినది అని చెప్పారు. కార్తీకమాసములో ప్రతిరోజుకు ఒక విశిష్టత అనేది వుంది. అందులో భాగంగానే కార్తీక సోమవారాలు, ఉసిరి చెట్టు పూజతో పాటు ఎంతో పవిత్రమైనరోజు కార్తీకపౌర్ణమి.ఈ రోజు నదిస్నానం చేసి, శివాలయములో పూజలు / శివారాధన చేస్తే ఎంతో మంచి ఫలితం వస్తుందని భక్తుల నమ్మకం.అదేవిదంగా మనకు ఉన్నదానిలో కాసింత( దానధర్మాల రూపములో) ఆకలితో వున్నవారికి అన్నప్రసాదము లేదా వస్త్రము ఇవ్వండి. ఒక్కటి మాత్రం గుర్తుంచుకోండి, ఆకలితో వున్నవారికి అన్నప్రసాదము లేదా పండ్లనో ఇచ్చి కాసింత ఆకలిని తీర్చగలరు. ప్రపంచములో ఆశకు హద్దు మరియు అంతు అనేది లేదు. ఆకలితో వున్న వారికి కాసింత భోజనం అందిస్తే ఆకలి తీరాక అన్నదాత సుఖీభవ అని దివిస్తారు. ఆలోచించండి మనకు ఏది శాశ్వతము కాదు. కేవలం మనము చేసిన మంచిచేడు పాపపుణ్యలే శాశ్వతము అని అన్నారు.ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం అనేది మానవతా దృక్పథంతో కూడుకున్న ఒక గొప్ప సేవ అని చెప్పారు.